# గుంటూరు వార్త

## కారంపూడి మోడల్ స్కూల్ వార్డెన్‌ను విధుల నుంచి తొలగింపు

**కారంపూడి, జులై 16 ప్రభాతవార్త:** కారంపూడి మోడల్ స్కూల్‌లో వార్డెన్‌గా పనిచేస్తున్న సారీబాయి విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిందని విద్యార్థినుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ మంగళవారం సాయంత్రం వార్డెన్‌ను విధుల




నుంచి తొలగించినట్లు ఎంఈఓ-2 రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ ఎవరైనా విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే.. కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల బాధ్యతతో ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే ఎంఈఓ కార్యాలయంలో ఫిర్యాదు చేయవచ్చన్నారు.

## పోలీసుల విచారణకు హాజరైన కావటి

**యడ్లపాడు, జులై 16, ప్రభాతవార్త :** పోలీసుల విచారణలో భాగంగా గుంటూరు నగర మాజీ మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు బుధవారం యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. గతేడాది సార్వత్రిక ఎన్నికల సమయంలో మే 9న గుంటూరు తన్నీరు రాజేష్, కారసాని వెంకరత్నం(32)ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ మండలంలోని చెంఘీస్కాన్‌పేట వద్ద రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. గుంటూరులోని అసుపత్రిలో చికిత్స పొందుతూ వెంకటరత్నం మృతి చెందాడు, ఘటనపై మృతుడి తల్లి పద్మావతి అప్పట్లో పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తదుపరి అమె కుమారుడి మృతిపై సీఎం, డిప్యూటీ సీఎం, హోం మంత్రి, డీజీపీలకు కూడా పిర్యాదు చేసింది. తన కుమారుడు బ్రతికి ఉన్నప్పుడు కావటి శివనాగమనోహర్‌నాయుడు వద్ద పని చేసేవాడని, కుమారుడు మృతి చెందిన తర్వాత మనోహర్‌నాయుడు పట్టించుకోలేదని ఫిర్యాదులో పేర్కొంది. ఉన్నతాధికారుల అదేశాల మేరకు యడ్లపాడు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన కావటి శివనాగమనోహరనాయుడు, రాజేష్‌లను



చిలకలూరిపేట రూరల్ సీఐ సుబ్బనాయుడు విచారించారు. మృతుడితో వారికి ఉన్న సంబంధాలు సంఘటన జరిగిన రోజు ఎక్కడ ఉన్నది తదితరవివరాలు సేకరించారు. వారు చెప్పిన వివరాలను రాతపూర్వకంగా నమోదు చేసుకున్నారు. ఘటనకు సంబంధించి సేకరించిన వివరాలను ఉన్నతాధికారులకు పంపుతామని రూరల్ సీఐ తెలిపారు.

## ఎంఎస్ఎంఈ డిసి చైర్మన్‌ను కలిసిన లఘు ఉద్యోగ భారతి ఏపి రాష్ట్ర కమిటీ

**గుంటూరు క్రైమ్,జులై 16,ప్రభాతవార్త :** ఎంఎస్ఎ ంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌ను లఘు ఉదో ్యగ భారతి ఏపి రాష్ట్ర కమిటీ-లఘు ఉద్యోగ భారతి - ఆంధ్రప్రదేశ్



నూతనంగా ఏర్పడిన రాష్ట్ర కమిటీ 2025 జులై 16న ఏపి ఎంఎస్ఎ ంఈ డిసి చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావును మంగళగిరిలోని ఆయన కార్యాలయంలో కలిసింది. ఈ ప్రతినిధి బృందంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తులసీ యోగిష్ చంద్ర,కోశాధికారి ధరణీష్,ఉపాధ్యక్షులు కమల్ నయన్ భాంగ్,సంయుక్త ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వరరావు,కార్యదర్శి తోట రామకృష్ణ, ఈసి సభ్యులు విఠల్ ప్రసాద్‌లు ఉన్నారు.ఈ సమావేశంలో రాష్ట్రంలోని ఎంఎస్ఎం ఈలు ఎదుర్కొంటున్న ప్రధానసమస్యలను వివరిస్తూ కమిటీ ఒక వినతిపత్రాన్ని సమరి ్పంచింది.చర్చించిన అంశాల్లో అధిక పారిశ్రామిక విద్యుత్ చార్జీలు,ప్ర భుత్వ శాఖల నుండి ఆలస్యంగా చెల్లింపులు, నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత,ఆర్థిక సహాయం పొందడంలో ఇబ్బందులు,మరియు మెమోరాండం ఆఫ్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ పై అధిక చార్జీలు ఉన్నాయి.చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు నూతన రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలుపుతూ రాష్ట్ర కమిటి కి అభినందనలు తెలుపుతూ రాష్ట్ర కమిటీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తులసీ యోగిష్ చంద్రకు శుభాకాంక్షలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం మరియు అభివృద్ధి కోసం లఘు ఉదో ్యగ భారతితో కలిసి పనిచేయడానికి పూర్తి మద్దతు ఇస్తానని ఆయన ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు.

## 22న ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా

**గుంటూరు క్రైమ్,జులై 16,ప్రభాతవార్త :** పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ సహకారంతో ఈనెల 22న మెగా జాబ్ మేళా




నిర్వహించనున్నారు.ఈ జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే మాధవి,స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి సంజీవరావు ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నారా లోకేష్ యువగళంలో ఇచ్చిన హామీ మేరకు మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని అదేవిధంగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల్లో భాగంగా 20లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 22న ఉదయం 9నుంచి సాయం త్రం 5గంటల వరకు స్థానిక బ్రాడీపేటలోని మాస్టర్‌మైండ్స్ క్యాంపస్ లో మెగా జాబ్‌మేళా నిర్వహించబోతున్నామన్నారు.ఈ జాబ్ మేళాకు 24కంపెనీలు రాబోతున్నాయి.10వ తరగతి నుండి పిజీ చదువుకున్న యువత సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ జాబ్ మేళాకు నెక్స్ జెన్,అపెక్స్,టాటా,ఆదిత్య బిర్లా,మెడ్‌ప్లస్, తదితర కంపెనీలు రాబోతున్నాయి.పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సది ్వనియోగం చేసుకోవాలన్నారు. గతంలో అభ్యర్థులు క ంపెనీల చుట్టూ తిరుగుతూ ఉద్యోగాల కోసం నిరీక్షణ చేయాల్సి వచ్చేదని,కానీ ఇప్పుడు నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో కంపెనీలే మనవద్దకు వచ్చేలా చంద్రబాబునాయుడు కృషిచేశారని ఎమ్మెల్యే తెలిపారు.యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతోనే మేము ఒక మెగా జాబ్ మేళా,6మిని జాబ్ మేళాలు నిర్వహించామని,ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే మాధవి తెలిపారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**నరసరావుపేట, జులై 16 ప్రభాతవార్త :** మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలో బుధవారం బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్నారు. 1098 టోల్‌ఫ్రీ నెంబర్‌కు గ్రామస్తులు బాల్య వివాహానికి సంబంధించి సమాచారాన్ని తెలిపారు. దీంతో పిఆర్‌ఓ రవి, డిసిపియు శైలజా, సూపర్‌వైజర్ పార్వతీ, ఎం.ఎస్.కె. తదితరులు గ్రామానికి చేరుకొని బాల్య వివాహానికి సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలను తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే బాలికలకు వివాహం జరిపించాలన్నారు. 18 ఏళ్ళు నిండకుండా వివాహం జరపడం నేరమన్నారు. తల్లిదండ్రులచే ఈ మేరకు బైండోవర్ కాపీ రాయించడంతో పాటు బాలికను చదివించాలని, బాలిక చదువుకు సంబంధించి ప్రభుత్వం అందించే చేయూతను అధికారులు తెలియజేశారు.



## మంగళగిరిలో మరో 2వేల మందికి త్వరలో ఇళ్ల పట్టాలు

### మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి పనులపై మంత్రి లోకేష్ సమీక్ష

**మంగళగిరి, జులై 16, ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మరో 2వేలమంది ఆగస్టునెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో



అధికారులతో సమీక్షి ంచారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... గతంలో 3వేలమందికి సుమారు వెయ్యికోట్ల విలువైన ఇళ్లపట్టాలు అందజేశామని, ఆగస్టులో మరో 2వేలు పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలోని ప్రస్తుత టిడ్కో సముదాయం వద్ద పార్కు అభివృద్ధికి చర్య తీసుకోవాలని సూచించారు. ఎంటిఎంసి పరిధిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో సిఎస్ఆర్, ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన 31 కమ్యూనిటీ హాళ్లు, 26పార్కులు, శ్మశానాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఎడ్వంచర్ పార్కుగా ఎకో పార్కు అభివృద్ధివరద నివారణకు మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులతో పాటే సమాంతరంగా సుందరమైన పార్కును కూడా అభివృద్ధి చేయండి. మంగళగిరి శివాలయం పక్కన అధునాతన సౌకర్యాలతో నిర్మించిన మోడల్ లైబ్రరీ పనులు తుదిదశకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోనేప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిడమర్రు మోడల్ పునర్నిర్మాణ పనులను సెప్టెంబర్ లోగా పూర్తిచేయండి. మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బృహత్ ప్రణాళిక వేగవంతంగా పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభించండి. మంగళగిరిలో స్మార్ట్ స్ట్రీట్ బజార్, నిడమర్రు రోడ్డులో 350 షాపులతో అధునాతన కూరగాయలు, పూలు, పండ్ల మార్కెట్, పోలకంపాడు వద్ద రూ.2కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోండి. విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుంచి కూడా సందర్శకులు వస్తున్నందున మంగళగిరి ఎకో పార్కును ఎడ్వంచర్ పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో గుంతలు లేని రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్, నూరుశాతం వీధిలైట్లుపై దృష్టిసారించాలని అధికారులకు సూచించారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు, నియోజకవర్గ పరిధిలో చెరువుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ చర్చించారు. ఈ సమావేశంలో మంగళగిరితాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హలీమ్ బాషా, ఎండోమెంట్స్ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎంటిఎంసి ఎస్ఇ శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శకులను మనస్సుతో ఆహ్వానించండి

### -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

గుంటూరు తూర్పు, జులై 16 (ప్రభాతవార్త) : తూర్పు నియోజకవర్గంలో పీ-4కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాల ఆర్థిక ప్రగతి సాధించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో పీ-4అధికారుల బృందంతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మార్గదర్శకులను మనస్సుతో ఆహ్వానించాలని, సామాజిక బాధ్యతను వివరించాలని సూచించారు. సీఎం చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా ముందడుగు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పీ-4కార్యక్రమం ద్వారా పేదరికంపై విజయం సాధించబోతున్నామని వెల్లడించారు. విద్య, ఉపాధి రంగాల్లో వారి జీవన ప్రమాణాలు పెంచి ఆర్థిక సమానత్వం తీసుకొచ్చే దిశగా పయనిస్తున్నామని తెలిపారు. దీని కోసం రియల్ ఎస్టేట్, సేవా రంగాలు, ఎన్ఆర్ఐలు, ఇతర విభాగాల్లోని మార్గదర్శకులను గుర్తించాలని సూచించారు.

## నేటి నుండి యధావిధిగా తాగునీటి సరఫరా

**గుంటూరు తూర్పు, జులై 16 (ప్రభాతవార్త) :** నగరపాలక సంస్థ పరిధిలో గురువారం ఉదయం నుండి నగరంలో యధావిధిగా త్రాగునీటి సరఫరా జరుగుతుందని నగర ఇన్‌చార్జి కమీషనర్ చల్లా ఓబులేసు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఓబులేసు మాట్లాడుతూ గుంటూరు నగరానికి త్రాగునీటి సరఫరా జరిగే మేయర్ పంపింగ్ కేంద్రమైన ఉండవల్లి నుండి వచ్చే మార్గంలో నులకలపేట దగ్గర పడిన



గండి వలన, పంపింగ్ కేంద్రాల్లోని అప్కాస్ కార్మికుల సమ్మె వలన నగరంలో గత 2రోజులుగా త్రాగునీటి సరఫరాలో సమస్యలు ఏర్పడియన్నారు. నగరపాలక సంస్థ కాల్ సెంటర్, స్థానిక దిజర్వాయర్ల పరిధిలో ప్రజల అవసరాల మేరకు ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా చేశామని తెలిపారు. నులకపేట దగ్గర పడిన గండిని పూర్తి స్థాయిలో పూడ్చి వేయడం జరిగిందని, అలాగే సమ్మెలో ఉన్న వారిలో 27మంది బుధవారం నుండి విధుల్లో చేరారన్నారు. మధ్యాహ్నం నుండి యధావిధిగా అనగా ఉండవల్లి, సంగంజాగర్లమూడి నుంచి నీటిని పంపింగ్ చేస్తున్నామన్నారు. గురువారం ఉదయం నుండి యధావిదిగా నగరంలో సరఫరా జరుగుతుందన్నారు. ఆప్కాస్ కార్మికుల సమస్యల పరిష్కారంకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున ప్రజలకు అత్యవసరమైన త్రాగునీటి సరఫరాని ఇబ్బందికి గురి చేయకుండా సమ్మె విరమించి కార్మికులు విదుల్లో చేరాలని కోరారు.

## మాచర్ల మార్కెట్ యార్డుకు మహర్దశ!

### - రూ.2 కోట్ల 7 లక్షలతో షాపింగ్ కాంప్లెక్సు - హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జూలకంటి

మాచర్ల, జులై 16 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వంలో మాచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డుకు మహర్దశ పట్టనుంది. ఈనేపథ్యంలో మార్కెట్ యార్డు ఆవరణలో రహదారికి పక్కన ఉన్న ప్రదాన ద్వారం ఇరుపక్కలా నూతనంగా 24 కమర్షియల్ దుకాణాల నిర్మాణాలకు రూ.2 కోట్ల 7 లక్షల 50 వేల నిధుల కేటాయిస్తూ ఏపీ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ విజయసునీత బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో నూతన దుకాణాల నిర్మాణంతోపాటు యార్డు, రాకపోకలు సాగించేందుకు నూతనంగా ఆర్చీ నిర్మించి, గేటును కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా నూతన నిర్మాణాలకు నిధులు కేటాయింపులపై మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పల్నాడు ప్రాంతంలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గమైన మాచర్లకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వని విధంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు కేటాయిస్తూ నియోజకవర్గం అభివృద్ధికి క్షేత్రస్థాయిలో చేయూతనిస్తున్నారని స్పష్టం చేశారు. త్వరలో ఈ నిర్మాణాలకు సంబంధించి అతిరథ మహారథులతో శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు. యార్డు స్వయం ఆదాయాన్ని పెంపొందించడానికి నూతన దుకాణాల నిరామ్ణాలు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంతోపాటు మాచర్ల నియోజకవర్గం శరవేగంగా నవీకరించబడుతోందని ఎమ్మెల్యే జూలకంటి ధీమా వ్యక్తం చేశారు.



## పి-4 పథకంపై అపోహలు తొలగించాలి : పల్నాడు జిల్లా కలెక్టర్

**నరసరావుపేట, జులై 16 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో అధికారులు పి-4 పథకంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశాలిచ్చారు. బుధవారం పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ భాగస్వామ్యం కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పేదరికం,



నిర్మూలన కార్యక్రమంపై అనేక సందేహాలు కొందరిలో ఉన్నాయన్నారు. నియోజకవర్గాల వారీగా విజన్ యాక్షన్‌ప్లాన్ యూనిట్ల సిబ్బందిని ప్రజలకు తెలిపే అంశాలపై కలెక్టర్ సూచనలు చేశారు. పి-4 కార్యక్రమంలో భాగస్వాములు అయితే ప్రభుత్వ పథకాలకు దూరమవుతామెమో అనే అపోహలను విడనాడాలన్నారు. పి-4 జనాభా నిర్వహణ కార్యక్రమాలపై అధికారులతో చర్చించారు. పారిశ్రామికవేత్తలు, సంస్థలు చేపడుతున్న పేదరిక నిర్మూలన కార్యక్రమాలను సైతం పి-4 కార్యక్రమాలుగానే గుర్తిస్తామన్నారు. జనాభా నిర్వహణపై మాట్లాడుతూ పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా తల్లికి వందనం, స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం, ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవుల మంజూరు ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ అరుణ్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపివో శ్రీనివాస్, ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, నోడల్ అధికారి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## నిద్రిస్తున్న దంపతులపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన దుండగులు

### -చికిత్స పొందుతూ మహిళ మృతి

నూజెండ్ల,జులై16,ప్రభాతవార్త: మండలంలోని ఐనవోలు గ్రామంలో బుధవారం తెల్లవారుజామున దారుణం చోటు చేసుకుంది.







గ్రామంలో ఆరుబయట నిద్రిస్తున్న శ్రీను అతని భార్య మంగమ్మపై గుర్తు తెలియని వ ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను ముందుగా వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు



తరలించారు. మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద ్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మంగమ్మ మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనపై పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు,అడిషనల్ ఎస్పీ సంతోష్,డిఎస్పీ నాగేశ్వరరావు, రూరల్ సీఐ ప్రభాకర్‌లు ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ

## రాష్ట్ర అభివృద్ధికి దుష్టశక్తిలా అడ్డుపడుతున్న జగన్ : నక్కా ఆనంద్ బాబు

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జులై 16:** బుధవారం ఉదయం 11 గంటల నుంచి రెండు గంటల పాటు జగన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టారని,. అంతా చూస్తుంటే పాత సినిమాలో రాజనాల క్యారెక్టర్ గుర్తుకువస్తుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు విమర్శలు చేశారు. బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆనంద్‌బాబు మీడియాతో మాట్లాడారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో హత్యలు, దౌర్జన్యాలు చేసి నేడు ఏం తెలియనట్టు ప్రెస్ మీట్ లో కూర్చుకున్నారని, వైసీపీ కార్యాలయాన్ని స్టూడియోగా మార్చుకోవచ్చన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పు ప్రజా స్వామ్యంలో ఉన్నామా? అనే ఆలోచన వచ్చేదని. నిరంకుశత్వంగా పరిపాలన సాగించారన్నారు. 11 సీట్లకే పరిమితం చేసినా ప్రజలు ఇలాంటి తీర్పు ఎందుకు ఇచ్చారన్న ఆలోచన కూడా జగన్ చేయడం లేదన్నారు. ఇంకా అదే దోరణిలో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.. అవసానదశలో ఉన్న పార్టీని బతికించుకోవాలనే ఆలోచనతో జగన్ మీడియా ముందుకు వస్తున్నారని, ప్రజలు మీకు ఆరోజే చెప్పుతో కొట్టినట్టు తీర్పు ఇచ్చారన్నారు. ఒక్క ఛాన్స్ ఇస్తే ప్రజలకు నరకం చూపించారని, మళ్లీ నువ్వు వచ్చే పరిస్థితులు లేవన్నారు.

**పోలీస్ వ్యవస్థపై మాట్లాడే హక్కు జగన్ కు లేదు:**

పోలీసులపై మాట్లాడేందుకు సిగ్గు ఉండాదని, నేడు నిజాయతీగా పోలీస్ వ్యవస్థ పనిచేస్తుంటే వారిపై విమర్శలు చేయడం సిగ్గులేని తనమని వ్యాఖ్యానించారుర. డీఐజీని పట్టుకొని మాఫియా డాన్ అంటారని,. గతంలో చీటికి మాటికి వచ్చే పోలీస్ సంఘాలు నేడు ఎందుకు మౌనంగా ఉంటున్నాయన్నారు. మాజీ ఐపీఎస్ సిద్దార్థ కౌశల్ స్వచ్ఛందంగా రాజీనామా చేస్తే దాన్ని రాజకీయం చేస్తున్నారని, మీ పాలనలో పోలీస్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారనే విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు.

రాష్ట్ర అభివృద్ధిని జగన్ దుష్టశక్తిలా అడ్డుకుంటున్నారని, మీ ఐదేళ్ల పాలనలో అమర్ రాజా, లూలూ, కియా అనుసంభ సంస్థలు, విశాఖలో కాగ్ని జాంట్, జాకీ పరిశ్రమను తరిమేశారనానరు.. హామీల గురించి మాట్లాడే హక్కు మీకు ఉందా? అని ప్రశ్నించారు. . మొత్తం బకాయిలు పెట్టిపోయారని, మేము వచ్చి విద్యార్థులకు తల్లికి వందనం ఎంత మంది ఉంటే అంత మంది విద్యార్థులకు ఇస్తున్నామని, మీ హయాంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు రాకపోతే మంత్రి నారా లోకేష్ ఇప్పించారని ఆనంద్‌బాబు చెప్పుకొచ్చారు.


## గుంటూరు నగర పాలక సంస్థ

### ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

**ఇ.టి.నెం.27/2025-26 తేది.16-7-2025**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను ఇ ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ఫారం ద్వారా టెండర్ పద్ధతిన రిజిష్టరు కాంట్రాక్టు దారుల నుండి టెండర్ కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in(procurement platform) వద్ద చూడవచ్చును.

**ఇ ప్రొక్యూర్మెంట్ టెండర్ ఇ.టి.నెం.27/2025-26**

| | |
|---|---|
| మొత్తం పనుల సంఖ్య | -02 |
| అంచనా మొత్తం | -63,50,000 |
| పనుల వివరము | - రోడ్లు, కాలువలు, పైప్‌లైన్లు మరియు ఇతర పనులు |
| టెండరు బిడ్ కనపడుతేది | -16.07.2025 .10.30గంటలకు |
| టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరి తేది | -22.07.2025 సా.3.00గంటలకు |
| టెండరు బిడ్‌లను తెరచు తేది | -22.072025 సా.3.30గంటలకు |

Superintending Engineer
Municipal Corporation Guntur





# పేదలకు ఇచ్చిన ఇళ్ల లేఅవుట్లలో దొంగతనాలు!

### - పోలీసులకు ఫిర్యాదు చేసిన గృహ నిర్మాణ శాఖాధికారులు

**మాచర్ల, జులై 16 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మాచర్లలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల లేఅవుట్లలో దొంగతనాలు పెచ్చుమీరాయి. మాచర్ల పట్టణ పరిధిలో 21 లేఅవుట్లలో 4180 మంది లబ్ధిదారులకు స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు



మంజూరయ్యాయి. లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలు పలు దశలలో ఉన్నాయి. నీటి వసతి కోసం ఈ లేఅవుట్లలో 52 బోర్లు వేశారు. వాటర్ ట్యాంకులు కట్టారు. నీళ్ల డ్రమ్ములు పెట్టారు. అంతేకాకుండా విద్యుత్తు సౌకర్యం కోసం స్తంభాలు వేసి తీగల ఏర్పాటు పూర్తిచేశారు. లబ్ధిదారుల గృహ నిర్మాణాలు కొంతమేర నిలిచిపోవడంతో, ఇదే అదనుగా భావించిన దొంగలు లేఅవుట్లలోని బోర్లు, బోర్ల తీగలు, వాటర్ ట్యాంకులు మాయం చేశారు. మూడు రోజులక్రితం లింగాపురం గుట్ట లేఅవుట్‌లో కరెంటు మెయిన్ పోల్ టు పోల్ లైన్ తీగలను దొంగతనం చేశారు. దీంతో పేద ప్రజల వసతి కోసం ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలు, బోర్లు, తీగలు మాయమవడంతో లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని మాచర్ల గృహ నిర్మాణ శాఖ అధికారులు తహశీల్దారుకు, రూరల్ సీఐకు విన్నవించారు. ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మాచర్ల మండల ఇన్‌ఛార్జి మరియదాసు, డీఈఈ, విద్యుత్తు అధికారులు, లబ్ధిదారులు బుధవారం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దొంగలను పట్టుకుని పేదలకు న్యాయం చేయాలని వారు కోరారు.

## మాచర్ల పట్టణంలో విత్తన దుకాణాలపై విజిలెన్సు అధికారుల తనిఖీలు

**మాచర్ల, జులై 16 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని పలు విత్తన, ఎరువులు, పురుగు మందుల దుకాణాలపై రాష్ట్ర విజిలెన్సు, వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో తనిఖీలు



నిర్వహించారు. ఈ తనిఖీల్లో నెల్లూరు సోయిల్ టెస్టింగ్ లేబరేటరీ, వ్యవసాయ సహాయ సంచాలకులు, కె.కన్నయ్య, విజిలెన్సు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ ఎన్ఎస్ఎస్ అవర్ణ, మాచర్ల వ్యవసాయ సహాయ సంచాలకులు ఏడీఏ వి.జగదీశ్వరరెడ్డి,



మాచర్ల మండల వ్యవసాయాధికారి డి.పాపకుమారి, క్రోసూరు మండల వ్యవసాయ అధికారి వి.వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారులు ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి సరైన అనుమతులు పొందిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను మాత్రమే అమ్మాలన్నారు. రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. ఎవరైనా ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## తెనాలికి చెందిన ఓ మొక్కజొన్న వ్యాపారి ఘరానా మోసం

### పలువురు రైతుల ఆవేదన

**మంగళగిరి, జులై 16, ప్రభాతవార్త:** తమ వద్ద మొక్కజొన్న, జొన్నలు కొనుగోలు చేసి తెనాలికి చెందిన వ్యాపారులు తమను మోసగించారని పలువురు రైతులు వాపోయారు. రూ. 3 కోట్ల 74 లక్షలు విలువ చేసే సరుకును దుగ్గిరాల వేర్ హౌస్ లో ఉంచి, అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా అడ్డుకున్నట్లు తెలిపారు. ఇదే విషయమై బుధవారం మంగళగిరి గ్రామీణ పోలీసులను సంప్రదించేందుకు వచ్చిన బాధిత రైతులు మీడియాతో మాట్లాడారు. బాపట్ల జిల్లా చావలికి చెందిన గుడిపాటి సురేష్ మాట్లాడుతూ, తాము కష్టపడి సంపాదించుకున్న మొక్కజొన్న, జొన్నలను తీసుకొని డబ్బులు ఇవ్వకుండా రెండేళ్లుగా తమను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాలకు చెందిన ఎన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెనాలికి చెందిన తండ్రి కొడుకు



లు గోగినేని సత్యనారాయణ, శ్రీకాంత్ లు లక్షల రూపాయలు విలువచేసే మొక్కజొన్న, జొన్న సరుకును తీసుకొని డబ్బులు చెల్లించటం లేదని ఆరోపించారు. అదేమిటి అని అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని తెలిపారు. పది మంది రైతుల వద్ద నుంచి రూ.కోటి విలువ చేసే సరుకును తీసుకొని డబ్బులు చెల్లించకుండా మోసం చేశారని తెలిపారు. ఇదే విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ, పోలీసు ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. బాపట్ల జిల్లా పెరవలికి చెందిన వై వి సత్యనారాయణ మాట్లాడుతూ, సరుకును తమ వద్ద నుంచి తీసుకొని మోసగించిన ఇరువురిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని లేదంటే ఆత్మహత్య తప్ప వేరొక ప్రత్యామ్నాయం లేదని పోలీసులను వేడుకున్నట్లు తెలిపారు

## జిల్లా అథ్లెటిక్స్ మీట్‌లో వాగ్ధేవి విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట, జులై 16 ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో డిస్ట్రిక్ అథ్లెటిక్స్ మీట్ జరిగింది. ఈ పోటీలలో వాగ్ధేవి విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన చేసి విజేతలుగా నిలిచారు. విద్యార్థుల అభినందన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ కపలవాయి రాజేంద్రప్రసాద్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు ఓగూరి నాగేశ్వరరావు, కె.రామకోటేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, పి.కృష్ణారావు, సుదా సురేష్‌బాబు, ఇస్కేపల్లి కృష్ణకిషోర్‌లు విద్యార్థులను అభినందించారు. 400, 200 మీటర్ల పరుగు పందెంలో కె.ప్రవీణ్‌కుమార్ మొదటి బహుమతిని, షేక్.అల్మాస్ రన్నింగ్‌లో ద్వితీయ స్థానాన్ని, యశ్వంత్‌కుమార్ 800, 1500 మీటర్ల విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. అదే విధంగా లక్ష్మీనారాయణ లాంగ్‌జంప్‌లో ద్వితీయ, తృతీయ స్థానాలను,




పవన్‌నాయక్ తృతీయ స్థానాన్ని, ఉదయ్‌శంకర్ హైజంప్‌లో తృతీయ స్థానాన్ని, నవ్యశ్రీ 400 మీటర్ల రన్నింగ్‌లో తృతీయ స్థానాన్ని, చంద్రవైష్ణవి హైజంప్‌లో ప్రథమస్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ వివరించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**నరసరావుపేట, జూలై 16 ప్రభాతవార్త :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యమని జిల్లా రహదారి భద్రత కమిటీ సెక్రటరీ జి.గీతారాణి అన్నారు. బుధవారం వారిని రోడ్డు సేఫ్టీ ఎన్జీవో అధ్యక్షులు ఆర్.కె.దుర్గపద్మజా, సభ్యులు పాల్గొని థింక్ రోడ్డు సేఫ్టీపోస్టర్‌ను ఆవిష్కరింపజేశారు. వారు మాట్లాడుతూ




సుప్రీం కోర్టు కమిటీ ఆన్‌రోడ్డు సేఫ్టీ ఇచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేక్ హోల్డర్స్ చేయాల్సిన అంశాలను తెలియజేశారు. రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, ఎమర్జెన్సీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సభ్యులు బంగారయ్య, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల షాపులపై విజిలెన్స్ దాడులు

**నూజెండ్ల, జులై16, ప్రభాతవార్త:** మండలంలోని ఎరువులు, పురుగు మందుల షాపులపై విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. విజయవాడ రీజినల్ విజిలెన్స్ విభాగం ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ మహహ్మద్ ఉమర్, అంతర జిల్లా కమిటీలుగా ఏర్పాటైన అధికారుల బృందం సభ్యులు మండల వ్యవసాయాధికారి ఆంజనేయులునాయక్‌తో కలిసి ఈ



తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లో స్టాక్ బుక్స్, బిల్లులు, ఇన్వాయిస్, భౌతిక నిల్వలు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువులు, విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని లేదంటే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**తెనాలి, జులై 16 (ప్రభాతవార్త) :** అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కారం కోసం మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. జీవో నెం.36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికి సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు హుస్సేన్‌వలి, సురేష్, దిలీప్, గోపి, పలువురు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## వయస్సుతో పాటు వచ్చే కేటరాక్ట్ పట్ల భయం అక్కరలేదు

**గుంటూరు కల్చరల్, జూలై 16, ప్రభాతవార్త :** కేటరాక్ట్ గా పిలువబడే కంటి శుక్లం అనేది వయస్సుతో పాటు వచ్చేదని దాని గురించి ఎటువంటి భయం అక్కరలేదని దృష్టి అస్పష్టంగా ఉంటే కేటరాక్ట్‌గా భావించి సర్జరీ చేయించుకోవాలని అవగాహన సంస్థ ఆరోగ్యసభలో సీనియర్ ఆప్తమాలజిస్ట్ టి.పావని అన్నారు. సంస్థ కార్యాలయంలో కంటి వ్యాధులపై అవగాహన సభ జరిగింది. సభలో కంటి వ్యాధి నిపుణులు డాక్టర్ టి.పావని మాట్లాడుతూ పెద్దవయస్సు వారికి కంటి సమస్యలు, వ్యాధులు సహజంగానే ఎక్కువగా వస్తుంటాయన్నారు. కంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్లను సంప్రదించాలని, కంటి లోపల రక్తనాళాలు చిట్లే పరిస్థితి దాకా తెచ్చుకోవద్దన్నారు. ఆరోగ్య సభానంతరం డాక్టర్ పావనిని అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. సభలో యోగాగురువు అచ్యుత ఇందుశేఖర్, ఇంజనీర్ ఎన్.సదాశివమ్, ఫణీంద్ర, సత్యనారాయణ, తదితరులు ప్రసంగించారు.



## వయస్సు ధృవీకరణకు సర్టిఫికెట్‌లు సమర్పించండి

### - నాన్ టీచింగ్ ఉద్యోగులకు వర్సిటీ ఆదేశాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై16, ప్రభాతవార్త:** వర్సిటీలో నాన్ టీచింగ్ కేటగిరిలో విధులు నిర్వహిస్తున్న దినసరి ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బందికి యాజమాన్యం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగుల వయస్సు ధృవీకరణ నిమిత్తం ఆయా కేటగిరిల సిబ్బంది వారి విద్యార్హత, వయస్సు ధృవీకరణ పత్రాలు సమర్పించాలని తాత్కాలిక రిజిస్ట్రార్ ఆదేశాలతో జాయింట్ రిజిస్ట్రార్ బి.సత్యవతి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో దినసరి వేతన ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు తమతమ ధృవపత్రాలు సిద్ధం చేసుకునేపనిలో నిమగ్నమయ్యారు. ప్రతీ ఉద్యోగి వారి యస్‌యస్.సి, ఇంటర్, డిగ్రీ, టిసి, డేట్ ఆఫ్ బర్త్ ధృవపత్రాలు అందజేయాల్సి ఉంది. ప్రభుత్వం 60ఏళ్ళ వయస్సు దాటిన తాత్కాలిక ఉద్యోగులను తొలగించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. (రెగ్యులర్ నాన్ టీచింగ్ ఉద్యోగులకు మాత్రం 62ఏళ్ళు) ఈమేరకు వర్సిటీ అధికారులు ఉద్యోగుల వివరాలను సేకరిస్తుంది. ఈ క్రమంలో వయస్సు దాటిన వారిని తొలగిస్తారనే ప్రచారం వర్సిటీలో వైరల్‌గా మారింది.

## పలు పీజీ కోర్సుల ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూలై16, ప్రభాతవార్త:** వర్సిటీ పరిధిలో పలు పీజీ కోర్సుల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాదరావు బుధవారం విడుదల చేశారు. యంయస్సీ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ పొల్యూషన్ కంట్రోల్‌లో 19కి 19మంది, యంయస్సీ సాయిల్ సైన్స్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీలో 10కి 8మంది ఉత్తీర్ణత సాధించారు. రీవాల్యుయేషన్‌కు రూ.1860, పర్సనల్ వెరిఫికేషన్‌కు రూ.2190లను ఈనెల 25లోగా చెల్లించాలని ఆయన సూచించారు.

**ఫార్మా -డి ఫలితాలు విడుదల**

వర్సిటీ పరిధిలో ఫార్మా-డి కోర్సు 6/6 పరీక్షల ఫలితాలను సిఇ ప్రకటించారు. 214మందికి 210మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఈ కోర్సుకు రీవాల్యుయేషన్ అవకాశం లేదని ఆయన స్పష్టం చేశారు.

## సుమేధ హైస్కూల్లో ఫ్యూచర్ ఇండియా కార్యక్రమం

గుంటూరు విద్య, జూలై 16, ప్రభాతవార్త : స్థానిక ఎన్జీవో కాలనీలోని సుమేధ హైస్కూల్ విద్యార్థులు స్థానిక కొత్తపేటలోని "మా" అడ్వాన్స్‌డ్ డయాగ్నోస్టిక్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యూచర్ ఇండియా ఫౌండేషన్ 2040కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో "మా" అడ్వాన్స్‌డ్ డయాగ్నోస్టిక్ సెంటర్ అధిపతి డాక్టర్ మందపల్లి ఆదినారాయణ మానవ



అవయవాల పనితీరు, గర్భస్థ శిశువు కదలికలు అలాగే సిటి స్కాన్, ఎమ్మారై, తదితర మిషనరీ పనితీరును 9,10 తరగతుల విద్యార్థులకు వివరించారు. దేశం అభివృద్ధి చెందాలంటే నూతన ఆవిష్కరణలను నెలకొల్పే విధంగా విద్యార్థులను తయారు చేయాలన్నారు. కార్యక్రమంలో సుమేధ హైస్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఫ్యూచర్ ఇండియా ఫౌండేషన్ వారికి డాక్టర్ ఆదినారాయణకు కార్యక్రమ రూపకర్త వినయ్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## చిత్రసీమపై బి.సరోజాదేవి ముద్ర చెరగనిది

గుంటూరు కల్చరల్, జూలై 16, ప్రభాతవార్త : జగదేక నటి, అభినయ సరస్వతి బి.సరోజాదేవి మూడు దశాబ్దాల పాటు తెలుగు, కన్నడ, తమిళ భాషల్లో నటించి చిత్రసీమపై చెరగని ముద్ర వేశారని, అభిమానులు మనస్సుల్లో ఎప్పటికీ నిలిచిపోతారని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. సంస్థ కార్యాలయంలో ప్రముఖ నటీమణి, జగదేక సుందరి బి.సరోజాదేవి సంస్మరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రచయిత్రి కవి పింగళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బహుభాషా నటిగా రెండు దశాద్దాలు ఏడాదికి ఆరేడు సినిమాల్లో నటించిన బి.సరోజాదేవి ఏ భాషలో నటించినా హుందాగా నడుచుకొని ఆయా పాత్రలకు న్యాయం చేసిన చిరస్మరణీయురాలన్నారు. గాయకుడు రంగస్థల నటులు పి.ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ తెలుగులో అగ్రనటులు ఎన్టీఆర్, ఎన్నార్‌ల సరసన నటించిన పెళ్ళికానుక, అమరశిల్పి జక్కన్న, దాగుడు మూతలు తదితర చిత్రాలు దిగ్విజయంగా ప్రదర్శించబడ్డాయంటే ఆమె నటక కూడా కారణమన్నారు. ఈ సందర్భంగా గాయనీమణులు సిహెచ్ రాజ్యలక్ష్మి, పి.ప్రమీల, రాధిక, లక్ష్మీలు సరోజాదేవి సినిమాల్లోని పాటలను అద్భుతంగా ఆలాపించారు.

## ర్యాగింగ్ భూతాన్ని తరిమేద్దాం స్నేహభావాన్ని పెంపొదిద్దాం

**గుంటూరు క్రైమ్, జూలై 16, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ తరపున ఏఆర్ డిఎస్పీ ఏడుకొండల రెడ్డి ముఖ్యఅతిధిగా లాలాపేట పోలీస్టేషన్ పరిధిలోని చలమయ్య జూనియర్ కళాశాల్లో ర్యాగింగ్ నిరోధక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డిఎస్పీ మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది మానవతా విలువలను చెరిపేసే, వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే మానవతా వ్యతిరేక చర్య. ర్యాగింగ్ వల్ల విద్యార్థుల ఆత్మ విశ్వాసం దెబ్బతినడమే కాకుండా వారిపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందన్నారు. జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాలతో జిల్లా పోలీసు విభాగం తరపున విద్యాసంస్థల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడతమే లక్ష్యంగా ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఏదైనా విద్యాలయాల్లో ఎవరైన ర్యాగింగ్‌కు పాల్పడుతుంటే వెంటనే అటువంటి సమాచారాన్ని స్థానిక పోలీస్టేషన్ దృష్టికి గానీ, డయల్ 112 కి తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుభద్ర, లెక్చరర్ ఏ.వి.శర్మ, ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రాగన్ ఫ్రూట్ సాగును పరిశీలించిన అధికారులు

**పెదకూరపాడు, జూలై 16 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలకు అవకాశం కల్పించి సబ్సిడీతో మొక్కలు అందిస్తూ రైతులకు మేలు చేకూరుస్తుందని ఏపీవో కోటమ్మ తెలిపారు. రైతులు పండ్ల తోటల పెంపకానికి మొగ్గుచూపి ప్రభుత్వం సబ్సిడీతో లాభాలు పొందాలని ఏపీవో కోటమ్మ కోరారు. బుధవారం ప్లాంటేషన్ మేనేజర్‌తో కలిసి స్థానికంగా సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలించారు. ఎకరానికి రూ.2లక్షల వరకు ప్రభుత్వం పంట సాగు నిమిత్తం అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రాగన్ ఫ్రూట్ అధిక దిగుబడిని ఇస్తుందని రైతు తెలిపారు. మరిన్ని వివరాలకు ఏపీవోని కలవాలన్నారు.



## రెండు గ్రామాలలో పొలం పిలుస్తుంది

**యడ్లపాడు, జులై 16, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లింగారావుపాలెం, సొలస గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గ్రామ రైతులకు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ అదాయం ఎలా పొందాలో వ్యవసాయం లాభసాటిగా చేసుకొనుటకు తగు సూచనలు సలహాలు ఇస్తూ ఈ సీజన్ ఖరీఫ్‌లో



వెయదలచిన పత్తి, మొక్కజొన్న, కంది వివిధ రకాల పంటలలో పాటించవలసిన మెలకువలు, సేంద్రియ వ్యవసాయం గురించి వివరించారు. ఇకపైన రైతులు పొగాకు పంటను వేయవద్దని సూచించారు. రైతులకు విత్తనాల కొనుగోళ్లు లైసెన్స్ అధారిత దుకాణాల్లో తీసుకొని దానికి సంబంధించిన ఓచర్స్ పొందాలని పంట వేసిన తర్వాత పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తద్వారా పంట మద్దతు ధర లభించి మరియు పంట కొనుగోలు జరుగుతుందని సూచించారు. ప్రత్తి ఒక్క రైతు ఖరీఫ్ సీజన్లో పండే పత్తి పంటకు ప్రీమియం ఎకరాకు 1900రూపాయలు కట్టుకోవాలని సూచించారు. తద్వారా రాబోయే కాలంలో పంట నష్టం జరిగితే తద్వారా ఇన్సూరెన్స్ వర్తిస్తుందని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎఇవో జీవన్ నాయక్, ప్రసన్న కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు వినయ్‌కుమార్, గోపి రైతులు పాల్గొన్నారు.

## కార్యకర్త మృతదేహానికి నివాళులర్పించిన తెదేపా నేతలు

**కారంపూడి, జులై 16 ప్రభాతవార్త:** మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామ పరిధిలోని సుద్దగుంతల కాలనీలో నివాసముండే టీడీపీ కార్యకర్త కట్టా ఆదినారాయణ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు పంగులూరి అంజయ్య, గాడపర్తి పూర్ణయ్య, తుపాకుల రత్తయ్యలు మృతి చెందిన ఆదినారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. ఆదినారాయణ కుమారుడు శ్రీనుబాబుకు ధైర్యం చెప్పారు. కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.



## విద్యుత్తు కార్యాలయంలో నూతన లైన్స్ బ్రైకర్ ఏర్పాటు

**కారంపూడి, జులై 16 ప్రభాతవార్త:** కారంపూడి మండల పరిధిలోని మిరియాల గ్రామ ఉప విద్యుత్తు కేంద్రంలో ఆర్‌డీఎస్ రూరల్ డెవలప్‌మెంట్ పథకం ద్వారా మాచర్ల ఈఈ సింగయ్య చొరవతో కోటి రూపాయల ఖర్చుతో నూతనంగా లైన్ బ్రేకర్‌ను ఏర్పాటు చేశారు. బుధవారం ఏఈ వీరాంజనేయులు దీనికి ఛార్జింగ్ చేశారు. అనంతరం ఏఈ మాట్లాడుతూ ఈ బ్రేకర్ వల్ల మిరియాల, లక్ష్మీపురం, ఒప్పిచర్ల గ్రామాలకు విద్యుత్తు కోతలు లేకుండా 24 గంటల మూడు ఫేస్ ల కరెంటు, సపరేట్‌గా పొలాలకు 9 గంటల విద్యుత్తు సరఫరా అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా పరిశ్రమలు నెలకొల్పడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐ గౌరీశంకర్, ఆర్‌డీఎస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్ కేసులు పరిష్కరించుకోవచ్చు

### -సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

**గురజాల, జూలై 16 ప్రభాతవార్త:** మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్ కేసులు పరిష్కరించుకోవచ్చని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పట్టణంలోని జరిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు చీతిరాల కోటేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, భువనగిరి హనుమంతురావు, శానంపూడి వెంకటేశ్వరరెడ్డి, కేవీ నాగార్జున,




కోర్టు హాలులో ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వం స్టాల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మధ్యవర్తిత్వం ద్వారా ఇరుపక్షాలకు న్యాయం అందుబాటులోకి వస్తుందన్నారు. అనంతరం కోర్టు ఆవరణ నుంచి జూనియర్ కళాశాల వరకు ర్యాలీ జానీబాషా, ఆచంట శ్రీనివాసరావు, జక్కా చెన్నకేశవరావు, మందపాటి శ్రీనివాసరెడ్డి, బండి వీరభద్రుడు, జ్ఞాన సుందరి, సురేష్, ప్రసాదరావు, రామకృష్ణ, సీఐ భాస్కరరావు, సీహెచ్ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు శ్రీనివాసరెడ్డి మృతి

**గురజాల, జూలై 16 ప్రభాతవార్త:** గురజాల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు అమ్మిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం మధ్యాహ్నం మృతిచెందారు. శ్రీనివాసరెడ్డి గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన అంత్యక్రియలు బుధవారం స్వగ్రామమైన మండలంలోని పాత అంబాపురంలో ఘనంగా జరిపారు. శ్రీనివాసరెడ్డి మృతిపట్ల రాజకీయ నేతలు, పాత్రికేయులు సంతాపం తెలిపారు.

## స్వచ్ఛ తెనాలి సాధిస్తాం : మునిసిపల్ ఛైర్‌పర్సన్

**తెనాలి, జులై 16 (ప్రభాతవార్త) :** స్వచ్ఛ తెనాలి సాధనపు పురపాలక సంఘం కట్టుబడి ఉందని మున్సిపల్ ఛైర్మన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 33వ వార్డు నందు నిర్వహించిన మెయిన్ డ్రైన్ స్పెషల శానిటేషన్ వర్క్ పనులను పర్యవేక్షణ చేసి మున్సిపల్ అధికారులకు శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు కౌన్సిలర్ మొగల్ అహమ్మద్‌బేగ్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మువ్వా ఏసుబాబు, టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని గురవయ్య కాలనీ, నాలుగోలైన్ నందు రూ.7.20లక్షల అంచనాలతో రూపొందించిన రోడ్డు మరియు సైడ్ కాలువలు శంకుస్థాపన పనులు చేసి ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వి.ఎమ్.లక్ష్మీపతి, మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, మునిసిపల్ డి.ఇ.శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ సూరిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మధ్యవర్తిత్వంపై 90రోజుల అవగాహన ప్రచారం

**తెనాలి, జులై 16, (ప్రభాతవార్త) :** మండల సేవాధికార సంస్థ ఛైర్మన్ డి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం సుప్రీం కోర్టు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మధ్యవర్తిత్వంపై 90రోజుల అవగాహన ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది. దేశ వ్యాప్తంగా మెడిటేషన్ ఫర్ ద నేషన్ అనే నినాదంతో భారీ అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నందున అన్ని



కోర్టులలో సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో ఎంసిపిసి ద్వారా శిక్షణ పొందిన న్యాయవాదులను మెడిటేటర్స్‌గా నియమించి వారి ఆధ్వర్యంలో మెడిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేసి వాటి ద్వారా కక్షిదారులు తమ కేసులను సత్వరమే పరిష్కరించుకొనుటకు ఒక వేదికను ఏర్పాటు చేయడం జరిగింది. ఖచ్చితంగా కేసులను కోర్టు నుండి మధ్యవర్తిత్వ కేంద్రానికి బదిలీ చేయించుకుని, ఆమధ్య వర్తిత్వం ద్వారా సమస్యను వారితో చర్చించుకొని ఇరువర్గాలు ఒక సానుకూల పరిష్కారానికి రావడానికి ఈ మధ్యవర్తి అవకాశం కల్పిస్తారు. తదుపరి ఒక అగ్రిమెంటు తయారు చేసుకొని న్యాయవాది సమక్షంలో సంతకాలు చేసి తిరిగి కోర్టులో అదే అగ్రిమెంట్లోని షరతుల ప్రకారం తీర్పును పొందే అవకాశం ఉందన్నారు. దీని ద్వారా కక్షిదారులు సమయం డబ్బు ఆదాతో పాటు కోర్టు ఫీజు కూడా తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. కుటుంబ కేసులు, వివాహ సంబంధం కేసులు, రాజీపడదగిన కేసులు, వాహన ప్రమాద కేసులు, సివిల్ కేసులు, ఈ మధ్యవర్తిత్వం ద్వారా ఇరు వర్గాలు కూర్చొని ఒక చక్కని పరిష్కారానికి రావడానికి అవకాశం ఉంటుందన్నారు. మన తెనాలి కోర్టులోని కేసులను పిల్లి రమేష్ ఏఎల్ భవానీలు మధ్యవర్తులుగా ట్రైనింగ్ పొంది ఉన్నారన్నారు. వారి ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరంచుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ తెనాలి ఛైర్మన్ డి.శ్రీనివాసులు, స్పెషల్ ఫోక్సో కోర్టు జడ్జి యం.ఇందిరా ప్రియదర్శిని, పిడిఎం కోర్టు జడ్జి ఆకా పవన్‌కుమార్, ఒకటవ కోర్టు జడ్జి వివేక్ వర్ధన్, సెకండ్ కోర్టు జడ్జి రాజశేఖర్, శిక్షణ మధ్యవర్తులు, యంఎల్ఎస్సి సభ్యులు మహబూబ్, సరళ, విజయ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బేతల ప్రభాకర్, సెక్రటరీ గౌరీశంకర్, న్యాయవాదులు, గుమస్తాలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యలకు అండగా కూటమి ప్రభుత్వం

## - కలనెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు : ఆర్యవైశ్య సంఘ నాయకులు

**చిలకలూరిపేట, జులై16, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్యవైశ్యుల పక్షపాతి అని మరోసారి రుజువుచేసుకున్నాడని పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకులు పేర్కొన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలో 6.8 ఎకరాల స్థలాన్ని అమరజీవి పొట్టి



శ్రీరాములు విగ్రహ ఏర్పాటు, స్మృతివనం ఏర్పాటుకు కేటాయించడం పట్ల ఆర్యవైశ్యులు ఆనందోత్సాహలతో రాష్ట్ర వ్యాప్తంగా పండుగ దినంవలే సంబరాలు చేసుకున్నారు. ఈ స్థలాన్ని కేటాయించమని రాష్ట్ర ముఖ్యమంత్రికి రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండి రాకేష్ విజ్ఞప్తి చేయడంతో ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకోసం, స్మృతివనం ఏర్పాటుకోసం 6.8 ఎకరాలు స్థలాన్ని కేటాయించినందుకు డూండి రాకేష్‌కు కూడా ఆర్యవైశ్య సంఘ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. దీనిలో బాగంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సమస్యలను స్థానికశాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యలను పరిష్కరించడంలో ప్రధానపాత్ర పోషించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటికి ప్రత్యేకంగా ఆర్యవైశ్యులంతా కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని అన్నారు. పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయం ఎదురు పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చిత్రపటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రాచుమల్లు సూర్యారావు, కోశాధికారి భవనాశి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు కొత్తకుమారి, అమరా రమాదేవి, కూనల ప్రమీల, కనమర్లపూడి లక్ష్మీతిరుమల, ఆర్యవైశ్య సంఘ నాయకులు కనమర్లపూడి రమేష్, వెల్లంపల్లి రవిశంకర్, పొట్టి రత్నబాబు, మద్ది వెంకట అప్పారావు, కొలిశెట్టి శివసుబ్రహ్మణ్యం, చేవూరి కృష్ణమూర్తి, గుర్రం సాంబశివరావు, తవ్వా నాగమల్లేశ్వరరావు, రాచుమల్లు నారాయణమూర్తి, యక్కల శ్రీను, అమరా మణికుమార్, మేళ్లచెరువు సాంబశివరావు, మద్ది గురునాథం, ఐతా ప్రసాద్‌లు పాల్గొన్నారు. అదేవిధంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొత్తమాసు శ్రీనివాసరావు, కార్యదర్శి ఆరెకట్ల కోటేశ్వరరావు, కోశాధికారి కొప్పురావూరి రాధాకృష్ణలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలియచేశారు.

# 21నుండి నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే

**బాపట్ల, జులై16, ప్రభాతవార్త:** బంగారు కుటుంబాల నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే కార్యక్రమం జులై 21వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి4 కార్యక్రమం అమలు తీరుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్



కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి4 విధానంలో నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే నిర్వహించే ఉద్యోగులకు ఈనెల 14 నుంచి 17 తేదీ వరకు శిక్షణలు జరుగుతాయన్నాయని శిక్షణలు ముగియగానే సర్వే ప్రారంభించాలన్నారు. ఆగస్టు 7 నుంచి 10వ తేదీ వరకు బంగారు కుటుంబాల అదనపు చేర్పులకు అవకాశం కల్పిస్తామన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడిన బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావాలన్నారు. బంగారు కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శులు బాటలు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఆర్థిక సహాయ సహకారాలు అందించడమే గాకుండా, సంక్షేమ పథకాలు వారికి వర్తింప చేయాలన్నారు. ఆ కుటుంబాలలోని యువత నైపుణ్యాల అభివృద్ధి, జీవనోపాధి బాధ్యత మార్గదర్శులు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగమేళాలు, కెరియర్ గైడెన్స్ ఇచ్చేలా మార్గ నిర్దేశం చేయాలన్నారు. బంగారు కుటుంబాలు ఆర్థికంగా ఎదిగినట్లు నిర్ధరించడానికి 523 అంశాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. నాణ్యమైన సేవలు అందించలేని మార్గదర్శులను తొలగించాలన్నారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శుల అనుసంధాన ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాలకు అందుబాటులో ఉన్న వనరులు, సద్వినియోగం చేసుకునే అంశాలపై పూర్తిస్థాయిలో చైతన్యం తీసుకురావాలన్నారు. సమాజంలో అత్యధిక ధనికులుగా ఉన్నవారు అందించే ఆర్థిక సహాయం పరిమితి అధికంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. బంగారు కుటుంబాల అవసరాలను గుర్తించడం, వనరులను సమకూర్చే ప్రక్రియ వేగంగా చేయాలని పి4 విధానం రాష్ట్ర కమిటీ సభ్యులు సంతోష్ చెప్పారు. నీడ్ బేస్డ్ ప్రాథమిక సర్వే పక్కాగా నిర్వహించాలన్నారు. మార్గదర్శులు దత్తత తీసుకున్న అంశాలపై ఎప్పటికప్పుడు బంగారు కుటుంబాలకు సమాచారం అందిస్తామన్నారు. మార్గదర్శుల నుంచి సహాయం అందిన వెంటనే సంబంధిత సమాచారాన్ని ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. కె.పి.ఐ.సి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఏపీ టి ఎఫ్ ఆర్ 1.54 శాతం ఉండగా, పెరుగుదల సాధారణ స్థాయికి చేరేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేంరాజు, డియర్ శ్రీనివాసరావు, నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ హామీని నిలబెట్టుకున్నాం

## -ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరు తూర్పు, జులై 16 (ప్రభాతవార్త) :** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రతి మాట నిలబెట్టుకుంటున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలో 17వ డివిజన్ చాకలికుంట ప్రాంతంలో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఈ డివిజన్‌లో గతంలో కనీసం సౌకర్యాలు కూడా ఉండేవి కాదని, విద్యుత్ మంచినీటి అవసరాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదర్కొనే వారన్నారు. ఏడాది కాలంలో ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా విద్యుత్, రోడ్లు వంటి సమస్యలకు పరిష్కారం చూపించారు. దీంతో ఎమ్మెల్యే నసీర్ తమ ప్రాంతానికి రావడంతో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తమ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎలాంటి ప్రణాళికలు చేయాలో చెప్పండంటూ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా లేవా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, టెక్నికల్‌గా అర్హులకు ప్రభుత్వ పథకాలు నిలిపివేశారా అంటూ ప్రతి అంశంపై పూర్తి వివరాలు తీసుకున్నారు. కొందరు ప్రభుత్వ పథకాలు తమకు రావాల్సి ఉందని చెప్పడంతో వారి వివరాలు నమోదు చేసుకున్నారు. సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సువర్ణపాలన సాగుతోందని, గుంటూరు తూర్పు నియోజకవర్గం రూపురేఖలు మార్చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు తల్లికి వందనం, పింఛన్ల పెంపు వంటి పథకాలతో ప్రజలకు చేరువయ్యామని వివరించారు. రాబోయే రోజుల్లో మహిళలకు



ఉచిత బస్సు ప్రయాణం కల్పించబోతున్నామని వెల్లడించారు.

17వ డివిజన్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభం :- 17వ డివిజన్‌కు సంబంధించి చాకలికుంట కీర్తి కాటా వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే నసీర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నిత్యం ప్రభుత్వ సేవలు అందించేందుకు పార్టీ నాయకులు కృషి చేయాలని సూచించారు. ఏ సమస్య వచ్చినా పార్టీ స్థానిక కార్యాలయం గుర్తుకు వచ్చేలా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పార్టీ కార్యకర్తలే ఊపిరి అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈస్ట్ అబ్జర్వర్ గంజం రాఘవేంద్ర, సీనియర్ నాయకులు అర్బన్ డెవలప్మెంట్ అండ్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి రాజా మాస్టర్, మల్లెంపూడి శ్రీనివాస్, బ్రహ్మస్వామి, శ్రీనివాసరావు, ఈర్ల గురవయ్య, గోల్డ్ రఫీ, శ్రీను, చల్ల ఆంజనేయ ప్రసాద్, వాకా వీరారెడ్డి, కలాం మురళీకృష్ణ, పాటిబండ్ల శ్రీనివాసరావు, నాగరాజు, గోపి, మాల్యాద్రి, రహమతునిస్సా, లక్ష్మీ, జగదీష్, జానీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్క లబ్ధిదారుడు రెవెన్యూ సమస్యల వలన ఇబ్బంది పడకూడదు

**బాపట్ల, జులై16, ప్రభాతవార్త:** ఏ ఒక్క లబ్ధిదారుడు రెవెన్యూ సమస్యల వలన ఇబ్బంది పడకూడదని సీసీఎల్ఏ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రాజధాని అమరావతి నుండి బుధవారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్రంలో భూముల రీ సర్వే 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్టు రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీ సర్వే పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. ఈ సంవత్సరం నవంబర్ మాసం నాటికి ప్రభుత్వ భూములు అన్ని రీసర్వే పూర్తి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రజలకు సానుకూలంగా స్పందించాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, రెవెన్యూ సమస్యల వలన ప్రజలు ఎవరు ఇబ్బంది పడకూడదని ఆయన అన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని సిసిఎల్ఏ కమిషనర్ ప్రభాకర్ రెడ్డి అధికారులకు తెలిపారు. సర్వే శాఖ మరియు తహసీల్దారులు ఆధార్ వెరిఫికేషన్ చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 20వేల ఆధార వెరిఫికేషన్ పెండింగ్ ఉందని, మొత్తం మీద రాష్ట్రంలో 5 లక్షల 51 వేల ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్ ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రతి మండల తహసీల్దారులు ఈ విషయమై తగు చర్యలు తీసుకొని ఈనెల 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు మరియు తహసిల్దారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల వారీగా ఆధార్ సీడింగ్ పై స్పెషల్ డ్రైవ్ పెట్టి ఆధార్ పెండింగ్ లను పరిష్కరించాలన్నారు. ఈ విషయమై జాయింట్ కలెక్టర్లు మరియు రెవెన్యూ డివిజనల్ అధికారులు




పర్యవేక్షించాలన్నారు. మరణాలకు సంబంధించిన నివేదికపై విఆర్వోలు తనిఖీ చేసి వాటిని పూర్తి చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనంకు అర్హత ఉండి జాయింట్ ఎల్ పి ఎం వలన అనర్హులుగా ఉన్నాయెడల వాటిని ప్రత్యేకంగా హాజరై పరిష్కరించాలన్నారు. లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నించాలన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనంలో రెవెన్యూ మరియు సర్వే శాఖ వలన అనర్హులైనారని రాకూడదన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రతిరోజు తహసిల్దార్లను కలిసి సమస్యలను తెలుసుకొని ప్రతిరోజు ఆన్ లైన్ డేటా ఆధారంగా మండల స్థాయి, గ్రామస్థాయిలలో సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కనకరాజు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మీ, జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మల్లికార్జునరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చదలవాడ చేతుల మీదుగా మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ బ్రోచర్ ఆవిష్కరణ

**నరసరావుపేట, జూలై 16 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మానవతా స్వచ్ఛంధ సేవా సంస్థ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 19న నరసరావుపేటలో నూతనశాఖను ప్రారంభించి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరుగుతుందని సేవా సంస్థ



సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును సేవా సంస్థ సభ్యులు ఎం.ఆర్.శేషగిరిరావు, సభ్యులు కోరారు.

**మార్కెట్‌యార్డు ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చదలవాడ...**

సంతమాగులూరు మార్కెట్‌యార్డు ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వ్యవసాయ సుస్థిరతకు రైతు కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇన్‌చార్జిమంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర మార్కెటింగ్‌శాఖామంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టణంలో వాహనాల తనిఖీలు

**నరసరావుపేట క్రైం, జూలై 16 ప్రభాతవార్త :** వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం వాహనాల తనిఖీని చేపట్టారు. సి.ఐ. ఎం.వి.చరణ్‌తో పాటు



ఎస్.ఐ. వంశీకృష్ణ తనిఖీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఐ. విజయ్‌చరణ్ మాట్లాడుతూ త్రిబుల్ రైడింగ్, మైనర్లతో డ్రైవింగ్, నిర్లక్ష్య, ర్యాష్ డ్రైవింగ్, ట్రాఫిక్ ఉల్లంఘనలను సహించబోమన్నారు. వాహనాల పత్రాలు సక్రమంగా ఉండాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. నిరంతరం వాహనాల తనిఖీలు కొనసాగుతాయన్నారు. ప్రజల భద్రత కోసం నిర్వహించే తనిఖీలు నేరాల నివారణకు దోహదపడతాయని సి.ఐ. విజయ్‌చరణ్ తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో యూసిమస్ బ్రాంచ్ విద్యార్థులకు బహుమతులు

**నరసరావుపేట టౌన్, జూలై 16 ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో యూసిమస్ బ్రాంచ్ విద్యార్థులకు బహుమతులు లభించాయి. గుంటూరులో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన అబాకస్ పోటీలలో స్థానిక సంస్థ విద్యార్థులు 25 మంది పాల్గొన్నారు. వారిలో 15 మంది అత్యుత్తమ ప్రతిభ చూపి ఉత్తమ ప్రతిభ ట్రోఫీలతో పాటు మెడల్స్‌ను అందుకున్నారు. సంస్థ డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ పట్టణం నుండి రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థులు ప్రతిభ చూపడం గర్వకారణం అన్నారు. బ్రెయిన్ డెవలప్‌మెంట్ కొరకు అబాకస్ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో డైరెక్టర్ బ్లెసీనా, కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజమార్గం

### సివిల్ జడ్జి విజయ్‌కుమార్‌రెడ్డి

**సత్తెనపల్లి, జూలై 16 ప్రభాతవార్త :** రాజీమార్గమే రాజమార్గమని సివిల్ జడ్జి వి.విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో



బుధవారం పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ జరిగింది. ర్యాలీలో న్యాయమూర్తులు విజయ్‌కుమార్‌రెడ్డి, తౌషిద్ హుస్సేన్, మొదటి అదనపు సివిల్ జడ్జి ప్రియదర్శిని, సుజన్‌కుమార్, బార్ అసోసియేషన్ సభ్యులు అజయ్‌కుమార్ పాల్గొన్నారు. సుప్రీం కోర్టు ప్రవేశపెట్టిన మధ్యవర్తిత్వం ద్వారా ఎటువంటి కేసులనైనా పరిష్కారం చేసుకోవచ్చన్నారు. మధ్యవర్తిత్వం కమిటీ ప్రతి రోజూ కోర్టు ఆవరణలో ఉండి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా నాగార్జున బాధ్యతలు

**అమరావతి, జూలై 16 ప్రభాతవార్త :** మండలంలోని మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్‌పర్సన్‌గా నాగోతు నాగార్జున బుధవారం బాధ్యతలు చేపట్టారు. సహకార పరపతి సంఘంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగార్జునను పలువురు నాయకులు అభినందించారు. ఖాశిం షరీఫ్, పిఎసిఎస్ డైరెక్టర్, చిలంకూరి వెంగళరావు, పిఎసిఎస్ డైరెక్టర్ ప్రమాణ స్వీకారం చేవారు. తనకి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు నాగార్జున అభినందనలు తెలియజేశారు.

## మెగా ప్లాంటేషన్‌పై అవగాహన సదస్సు

**సత్తెనపల్లి, జూలై 16 ప్రభాతవార్త :** ఆయిల్‌ఫామ్ మెగా ప్లాంటేషన్ అవగాహన సదస్సును ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో భట్లూరు గ్రామంలో బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగుకు ఎనిమిది మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. సత్తెనపల్లి, రాజుపాలెం మండలాలు ఎంపికైన మండలాల్లో ఉన్నట్లు తెలిపారు. మార్కెట్‌లో ఎప్పుడూ ఈ పంటకు డిమాండ్ ఉంటుందన్నారు. పామాయిల్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల నుండి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడితో ఆదాయం వస్తుందన్నారు. తెగుళ్ళు, చీడపీడలు చాలా తక్కువగా ఉంటాయన్నారు. కోతులు, అడవిపందుల బెడద ఉండదన్నారు. రైతులు పండించిన ఆయిల్ ఫామ్ ఉత్పత్తులను నేరుగా కంపెనీలు కొనుగోలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి వెంకట్రావు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్కలు వంద శాతం రాయితీతో ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రైతులు, అధికారులు పాల్గొన్నారు.



## నాదెండ్ల సహకార సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నల్లమోతు హరిబాబు

**నాదెండ్ల, జులై16, ప్రభాతవార్త:** నాదెండ్ల సహకారసంఘం అధ్యక్షుడిగా నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లమోతు హరిబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా గణపవరం సహకార సంఘం అధ్యక్షుడిగా టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు పెంటేల శేషయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నికకు కృషి చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటికి టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, మండల పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఎన్నికైనా వారిద్దరికి అభినందనలు తెలియచేశారు.

## ఎన్‌యులో జరిగిన అథ్లెటిక్ పోటీలలో హిలియాస్ సాదినేని చౌదరయ్య స్కూల్ విద్యార్థులకు ఛాంపియన్‌షిప్

**చిలకలూరిపేట, జులై16, ప్రభాతవార్త:** నాగార్జున విశ్వవిద్యాలయంలో గుంటూరుజిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్‌వారు నిర్వహించిన పోటీలలో పట్టణంలోని హిలియోస్ సాదినేని



చౌదరయ్య ఫ్యూచర్‌స్టిక్స్ స్కూల్‌కు చెందిన 30మంది విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు. వీరు అండర్ 14, 16 విభాగాలలో 28 పథకాలను సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. కాగా బుధవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలోహిలియోస్ సాధినేని చౌదరయ్య స్కూల్ ఛైర్మన్ ప్రత్తిపాటి సురేష్, డైరక్టర్ రాజేష్, ప్రిన్సిపల్ భాషా, వైస్ ప్రిన్సిపల్ రమ్య, పిఈటిలు రాజు, శ్రవణ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టండి అధిక దిగుబడులు పొందండి

### - ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.వెంకటలక్ష్మి,డాక్టర్ వెంకట రాములు

కొల్లిపర, జూలై 16 ప్రభాతవార్త: వెదసాగు చేపట్టిన రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే అధిక దిగుబడులు పొందవచ్చని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్



ఎన్.వెంకటలక్ష్మి,డాక్టర్ వెంకట రాములు అన్నారు. బుధవారం మండల పరిధిలోని జెముడుమాడు..చక్రాయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఆరుతడి వరిలో ఇనుపధాతు లోప లోణాలను గుర్తించిన వెంటనే లీటరు నీటికి 20 గ్రాముల అన్నభేరిని..2 గ్రాములు నిమ్మఉప్పుతో కలిపి పిచికారీ చేయాలన్నారు. మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయాధికారులు సూచనలు తప్పక పాటించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పి4 పథకంతో పేదరికాన్ని పారద్రోలాలి : మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు

చిలకలూరిపేట, జులై16, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్(పి4) పథకం ద్వారా పట్టణంలోని పేదరికాన్ని నిర్మూలించాలని మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ పథకం ముఖ్య ఉద్దేశం, అమలు, ప్రజలకు కలిగే ప్రయోజనాలు విలేకరుల సమావేశంలో ఆయన వివరించారు ఈ పథకం ద్వారా పట్టణంలో ఉన్న అత్యంత పేదలను గుర్తించి, కొంతమంది స్థితిమంతులైన ప్రజల ద్వారా వారికి ఏదోఒక విధంగా సహాయం అందించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. పేదరికాన్ని పూర్తిగా తొలగించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. పేదకలు సహాయం చేయడమంటే కేవలం డబ్బేకాదని, మాట సహాయం, చిన్నపాటి వ్యాపారాలు పెట్టుకోవడానికి సహాయం, నైపుణ్య అభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) వంటి వివిధ మార్గాలలో కూడా సహాయపడవచ్చునని కమీషనర్ పేర్కొన్నారు. డబ్బు ఉన్నవారే కాకుండా, తెలివితేటలు ఉన్నవారు కూడా ఈ పథకంలో బాగస్వామ్యం కావచ్చునని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పథకంలో రిజిష్టర్ చేసుకొని తమకు నచ్చిన పేద కుటుంబాన్ని మ్యాపింగ్ చేసుకోవాలని కమీషనర్ ప్రజలను కోరారు. ఈ విధంగా చేస్తే పట్టణంలో ప్రతి ఒక్క పేదవారు జీరో పావర్టీ స్థితికి చేరుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం 15శాతం జిడిపిని లక్ష్యంగా పెట్టుకుందని, ప్రజల ఆదాయం పెరిగి పేదరిక నిర్మూలను సహకరించవచ్చునని ఆయన తెలిపారు. పి4 పథకంలో ఎవరికైనా సహాయం చేస్తే ప్రభుత్వ పథకాలు, ఫించన్లు, ఇళ్లు, తల్లికి వందనం వంటి ప్రయోజనాలు కోల్పోతారనే ప్రచారం అవాస్తవమని కమీషనర్ స్పష్టం చేశారు. అలాంటి తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని, పి4 పథకానికి, ఇతర ప్రభుత్వ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని ఆయన హామీ ఇచ్చారు. మున్సిపల్ సిబ్బంది త్వరలో ప్రజల వద్దకు వచ్చి ఈ పథకం గురించి వివరిస్తారని, కావును ప్రజలు నిర్భయంగా పేదవారికి సహాయం చేయడానికి ముందుకు రావాలని ఆయన కోరారు.

## పట్టణంలో " మీడియేషన్ ఫర్‌ది నేషన్ " అనే నినాదంతో పట్టణంలో ప్రదర్శన

చిలకలూరిపేట, జులై16, ప్రభాతవార్త: సుప్రింకోర్టు ఆదేశాల మేరకు చిలకలూరిపేటలో బుధవారం మీడియేషన్ ఫర్‌ది నేషన్ అనే నినాదంతో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ కె




నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్ఆర్‌టి సెంటర్ వద్దనున్న అడిషనల్ జూనియర్ సివిల్‌కోర్టు వద్ద ర్యాలీని న్యాయమూర్తి నరేంద్రరెడ్డి ప్రారంభించారు. ఈ ర్యాలీ అక్కడనుంచి బయలుదేరి నరసరావుపేట సెంటర్ మీదుగా పోలిరెడ్డి పాలెం, గంగానమ్మ గుడివరకు కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి నరేంద్రరెడ్డి మాట్లాడుతూ మీడియేషన్ ఫర్‌ది నేషన్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని, కోర్డులో పెండింగ్‌లో ఉన్న ఎటువంటి కేసునైనా ఇరుపార్టీలు రాజీచేసుకునే అవకాశం కల్పించిందని, ఈ సదవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వీలైనంతమంది తమకున్న కేసులను రాజీ చేసుకునే అవకాశం దీనిద్వారా కలిగిందన్నారు. ఇలా కక్షిదారులు రాజీ చేసుకోవడం వల్ల ఏన్నో ఏళ్లుగా కోర్టుచుట్టూ తిరుగుతున్నవారికి విముక్తి కలగటమే కాకుండా, కోర్టు సమయాన్ని కూడా వృధా కాకుండా చేయవచ్చునని, అలాగే మిగితా కేసులు కూడా త్వరగా పూర్తిచేసే అవకాశం ఉంటుందన్నారు. కావున కక్షిదారులందరూ మీడియా ఫర్‌ది నేషన్ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవలసిదిగా ఆయన తెలియచేశారు.

## మాచర్ల రూరల్ ఎస్సైగా సంధ్యారాణి

మాచర్ల, జులై 16 ప్రభాతవార్త: మాచర్ల రూరల్ పోలీసు స్టేషన్ ఎస్సైగా సంధ్యారాణి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు మాచర్ల పట్టణ ఎస్సైగా పనిచేసిన ఆమె బదిలీపై మాచర్ల రూరల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. విధుల్లో చూపిన నైపుణ్యం వల్ల ఆమెకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు మాచర్ల రూరల్ ఎస్సైగా పనిచేసిన నరసింహులు వీఆర్‌కు వెళ్లారు.

